శ్రీ సాంబసదాశివ అక్షరమాలా స్తోత్రమ్



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ సాంబసదాశివ అక్షరమాలా స్తోత్రమ్

- భావార్థముతో. -

సాంబ సదాశివ సాంబ సదాశివ
సాంబ సదాశివ సాంబ శివ।
సాంబ సదాశివ సాంబ సదాశివ
సాంబ సదాశివ సాంబ శివ॥

01. అద్భుత విగ్రహ అమరాధీశ్వర అగణిత గుణగణ
అమృత శివ
ఆనందామృత ఆశ్రిత రక్షక ఆత్మానంద మహేశ శివ।
ఇందు కళాధర ఇంద్రాదిప్రియ సుందరరూప
సురేశ శివ
ఈశ సురేశ మహేశ జనప్రియ కేశవసేవిత కీర్తి శివ॥

మహాద్భుతమైన మూర్తి కలవాడు, సర్వదేవతాధీశుడు, అగణితమైన గుణసంపద కలవాడు, భక్తులకు ఆనందామృతాన్ని ప్రసాదించువాడు, మహేశ్వరుడు, చంద్రశేఖరుడు, భక్తప్రియుడు, విష్ణువుచే స్తుతించబడినవాడు, కీర్తివంతుడు అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

02. ఉరగాదిప్రియ ఉరగవిభూషణ నరకవినాశ నటేశ శివ
ఊర్జితదాన పనాశ పరాత్పర ఆర్జితపాప వినాశ శివ।

ఋగ్వేదశృతి మౌళి విభూషణ రవిచంద్రాగ్ని త్రినేత్ర శివ
ౠపనామాది ప్రపంచవిలక్షణ తాపనివారణ తత్త్వ శివ॥

నాగులను అమితముగా అభిమానించి వాటిని ఆభరణములుగా ధరించేవాడు, నరకలోక బాధను దూరము చేసేవాడు, సుందర నాట్యం చేసేవాడు, అసుర సంహారి, జీవుల సంచిత కర్మలను తొలగించేవాడు, ఋగ్వేదములో స్తుతించబడినవాడు, చంద్రశేఖరుడు సూర్య చంద్ర అగ్నులను మూడు నేత్రములుగా కలిగినవాడు, తాపమును దూరము చేసే సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

03. ఌల్లిస్వరూప సహస్రకరోత్తమ వాగీశ్వర పరదేశ శివ
ౡతాధీశ్వర రూపప్రియహర వేదాంతప్రియ
వేద్య శివ।
ఏకానేక స్వరూప సదాశివ భోగాదిప్రియ పూర్ణ శివ
ఐశ్వర్యాశ్రయ చిన్మయ చిద్ఘన సచ్చిదానంద సురేశ శివ॥

లింగరూపుడు, వేయి బాహువులు కలిగినవాడు, వరప్రదాత, భూతనాధుడు, సుందర రూపుడు, వేదాంత ప్రియుడు, వేదములు స్తుతించినవాడు, భిన్నత్వములో ఏకత్వము కలవాడు, భోగి, పూర్ణరూపుడు అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

04. ఓంకారప్రియ ఉరగవిభూషణ హ్రీంకారప్రియ ఈశ శివ
ఔరసలాలిత అంతకనాశన గౌరీసమేత గిరీశ శివ।
అంబరవాస చిదంబరనాయక తుంబురునారదసేవ్యశివా
ఆహారప్రియ అష్టదిగీశ్వర యోగిహృదిప్రియవాస శివ॥

ఓంకారము, హ్రీంకారము లందు ఇష్టము కలవాడు, నాగాభరణుడైన ఈశ్వరుడు, ఐశ్వర్య ప్రదాత, అనంత జ్ఞానరూపుడు, గౌరీ మనోహరుడు, దిగంబరుడు, చిదంబర నివాసి, తుంబుర నారదాదులచే స్తుతించబడువాడు, ఆహారప్రియుడు, యోగుల హృదయ నివాసి అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

05. కమలాపూజిత కైలాసప్రియ కరుణాసాగర కాశి శివ
ఖడ్గశూల మృగటంకధనుర్ధర విక్రమరూప విశ్వేశ శివ।
గంగా గిరిసుత వల్లభ శంకర గణహిత సర్వజనేశ శివ
ఘాతకభంజన పాతకనాశన దీనజనప్రియ దీప్తి శివ॥

బ్రహ్మదేవునిచే అర్చించబడినవాడు, కైలాసప్రియుడు, దయాసముద్రుడు, కాశీవాసి, ఖడ్గము, శూలము, మృగము, టంకము మొదలైనవానిని చేత ధరించినవాడు, గంగా గౌరీనాథుడు, భూతగణముల హితము కోరెవాడు, చెడు ఆచరణ కలవారిని సంహరించేవాడు, పాపములను నశింపచేసేవాడు, దీనజన ప్రియుడు, అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

06. ఙాంతస్వరూపానంద జనాశ్రయ వేదస్వరూప వేద్య శివ
చండవినాశన సకలజనప్రియ మండలాధీశ మహేశ శివ।
ఛత్రకిరీట సుకుండల శోభిత పుత్రప్రియ భువనేశ శివ
జన్మ జరా మృత్యాది వినాశన కల్మష రహిత కాశి శివ॥

ప్రకాశ స్వరూపుడు, జీవులకు అభయ ప్రదాత, వేద స్వరూపము తానైనవాడు, చండుని నశింప చేసినవాడు, జనుల హృదయములలో వసించువాడు, ఛత్రము, కిరీటము, కుండలములు కలవాడు, పుత్రులైన గణేశ, షణ్ముఖ ప్రియుడు, జననము, వృద్ధాప్యము, మరణము అనే అవస్థలను నాశనము చేసేవాడు, కల్మష రహితుడైన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

07. ఝుంకారప్రియ భృంగిరిటిప్రియ ఓంకారేశ విశ్వేశ శివ
జ్ఞానాజ్ఞాన వినాశన నిర్మల దీనజనప్రియ దీప్తి శివ।
టంకస్వరూప సహస్రకరోత్తమ వాగీశ్వర పరదేశ శివ
ఠక్కాద్యాయుధ సేవిత సురగణ లావణ్యామృతలసిత శివ॥

ఝుంకార నాద ప్రియుడు, భృంగి నాట్యమునందు ఇష్టము కలిగినవాడు, ఓంకారేశ్వరుడు, జ్ఞానప్రదాత, అజ్ఞాన వినాశకుడు, నిర్మలమైన మనసుకల దీన జనులను రక్షించువాడు, టంకస్వరూపుడు, సహస్రబాహుదు, ఢక్కము మొదలైన ఆయుధములు ధరించినవాడు, దేవతలచే పూజింపబడువాడు, లావణ్య వంతుడైన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

08. డంభవినాశన డిండిమభూషణ అంబరవాస చిదేశ శివ
ఢంఢండమరుక ధరణీ నిశ్చల ఢుంఢివినాయక సేవ్య శివ।
ణాణామణిగణభూషణ నిర్గుణ నతజనపూత సనాథ శివ
తత్త్వమస్యాది వాక్యార్థ స్వరూప నిత్య స్వరూప నిజేశ శివ॥

ఢంభాసుర సంహారి, ఢమరుకధారి, దిక్కులన్నిటిలోనూ వ్యాపించి ఉన్నవాడు, ఢమరుక నాదముతో దిక్కులను మోహింప చేయువాడు, ఢుంఢి వినాయకుని సేవలందు కొనువాడు, మణులతో కూడిన ఆభరణములను ధరించినవాడు, గుణాతీతుడు, భక్తులను దయతోచూసేవాడు అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

09. స్థావరజంగమ భువనవిలక్షణ తాపనివారణ తత్త్వ శివ
దంభవినాశన దళిత మనోభవ చందన లేపిత చరణ శివ।

ధరణీధర శుభధవళవిభాసిత ధనదాదిప్రియదాన శివ
నళిన విలోచన నటన మనోహర అలికుల భూషణ
అమృత శివ॥

స్థావర జంగముడు, విశ్వములో విలక్షణ మైనవాడు, తాప నివారకుడు, గర్వమును అణచువాడు, దళితులను ప్రేమించువాడు, పాదములకు చందనము పూయబడినవాడు, రజత పర్వత నివాసి, దాన ప్రియుడు, సుందరముగా నర్తించువాడు అయిన సాంబ సదా శివుని ప్రార్థిస్తున్నాను.

10. పన్నగభూషణ పార్వతినాయక పరమానంద పరేశ శివ
ఫాలవిలోచన భానుకోటిప్రభ హాలాహలధర అమృత శివ।
బంధవిమోచన బృహతీపావన స్కందాదిప్రియ కనక శివ
భస్మవిలేపన భవభయమోచన విస్మయరూప విశ్వేశ శివ॥

నాగాభరణుడు, గౌరీనాథుడు, పరమానంద స్వరూపుడు, అగ్ని నేత్రముగా కలిగినవాడు, కోటి సూర్య ప్రకాశమానుడు, గరళ కంఠుడు, పాశములను తొలగించువాడు, బృహతీ వృక్షములో వసించువాడు, షణ్ముఖుడు మొదలైనవారికి ప్రియుడు, భస్మమును ధరించినవాడు, భవభయములను తొలగించువాడు అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

11. మన్మథనాశన మధురనాయక మందర పర్వతవాస శివ
యతిజన హృదయాధి నివాస విధివిష్ణ్వాదిసురేశ శివ।
రామేశ్వరపుర రమణముఖాంబుజ సోమేశ్వర సుకృతేశ శివ
లంకాధీశ్వర సురగణసేవిత లావణ్యామృతలసిత శివ॥

మన్మథ సంహారి, మధుర నాయకుడు, మందర పర్వతముపై వసించువాడు, యోగుల హృదయ నివాసి, విష్ణు, బ్రహ్మాది దేవతలచే పూజింప బడినవాడు, సోమేశ్వర నివాసి, దేవతలు, లంకాధిపతిచే పూజింప బడినవాడు అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

12. వరదాభయకర వాసుకిభూషణ వనమాలాదివిభూష శివ
శాంతిస్వరూపాతిప్రియ సుందర వాగీశ్వర పరదేశ శివ।
షణ్ముఖజనక సురేంద్ర మునిప్రియ షాడ్గుణ్యాదిసమేత శివ
సంసారార్ణవ నాశన శాశ్వత సాధుజనప్రియవాస శివ॥

అభయ ప్రదాత, వాసుకిని, వనమాలను ఆభరణములుగా ధరించినవాడు, శాంతము, సుందరమైన రూపము కలవాడు, కుమారస్వామి జనకుడు, మునులకు ఇష్టుడు, షడ్గుణవంతుడు, సంసార సాగరమును దాటించు నావ వంటివాడు, సాధుజన ప్రియుడు అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

13. హర పురుషోత్తమ అద్వైతామృత మురరిపుసేవ్య మృడేశ శివ
ళాలిత భక్తజనేశ నిజేశ్వర కాలి నటేశ్వర కామ శివ।
క్షరరూపాది ప్రియాన్విత సాక్షాత్ స్వామిన్నంబాసమేత శివ
సాంబ సదాశివ సాంబ సదాశివ సాంబ సదాశివ సాంబ శివ॥

హరి హర అద్వైత స్వరూపుడు, విష్ణువుచే పూజింపబడినవాడు, భక్త జనులచే ప్రేమించ బడువాడు, సత్య స్వరూపుడు, పార్వతీ సహితుడై నర్తించువాడు, అంబా సమేతుడైనవాడు, అయిన సాంబ సదాశివుని ప్రార్థిస్తున్నాను.

// ఇతి శ్రీ "సాంబ సదాశివ అక్షరమాలా స్తోత్రమ్" సంపూర్ణమ్ //

\- - - = - - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

